


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 23 సెప్టెంబర్ 2026 పేజీలు:17





## ఐర్లాండ్‌లో ఉన్నత విద్య పూర్తి చేసి స్వదేశానికి వచ్చిన మధుకర్ రెడ్డి

**నల్లగొండ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ మండలం మోదినిగూడెం గ్రామానికి చెందిన శ్రీ గూడూరు సైదిరెడ్డి కుమారుడు శ్రీ గూడూరు మధుకర్ రెడ్డి ఉన్నత విద్యాభ్యాసం కోసం ఐర్లాండ్‌కు వెళ్లి విద్యను విజయవంతంగా పూర్తి చేసి స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా మిత్రబృందం ఆయనను కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపింది.


వివరాలు 2లో



# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పీఏసీఎస్ సేవలు విస్తరించాలి

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**- పోచంపల్లి పీఏసీఎస్ అర్థ వార్షిక సర్వసభ్య సమావేశం**

**- నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం**



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి సహకార సంఘాలు మరింత బలోపేతం కావాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని జీబీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన పోచంపల్లి పీఏసీఎస్ అర్ధ వార్షిక సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేతో పాటు యువ నాయకులు కుంభం శ్రీరామ్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా పాక మల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్‌గా కొట్టం కరుణాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా సామల రాజిరెడ్డి, గుండ్ల వేణు, రావుల అనిల్, వరాల రామచంద్ర రెడ్డి, చెక్క వెంకటేశం, దేశాట్ల మల్లేష్, ఆర్ల ఐలయ్య, యట కైలాసం, పవిరాల లింగమ్మ, రామవత్ చంద్రు, శ్రీపల్లి రాములమ్మ ప్రమాణ స్వీకారం చేశారు.


మిగతా 2 లో




# నాణ్యమైన విద్యుత్ కోసం రైతుల రాస్తారోకో



**- ఆయాకట్టు రైతాంగాన్ని అడుగడుగునా ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో నేషనల్ హైవే పై రాస్తారోకో**

**- సబ్ స్టేషన్ ముట్టడి, బారీగా స్తంభించి ట్రాపిక్**

**మునగాల సెప్టెంబర్22 (ప్రజా జ్యోతి):**

రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లంమల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం మునగాల మండల కేంద్రంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆగ్రహించిన రైతులు 33 కేవీ సబ్ స్టేషన్‌ను ముట్టడించడంతో పాటు, 65వ నెంబర్ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.


మిగతా 2 లో

ప్రజాజ్యోతి
బుధవారం 23 సెప్టెంబర్ 2026

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా

# పీఏసీఎస్ సేవలు విస్తరించాలి

మొదటిపేజీ తరువాయి

నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అవసరమైన రుణాలు, వ్యవసాయ సేవలు, సహకారాన్ని సకాలంలో అందించడంతో పాటు రైతులు







ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పీఏసీఎస్ ద్వారా రైతులకు అందే సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని అన్నారు.రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా నూతన పాలకవర్గం పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామీణ ప్రాంత రైతులకు పీఏసీఎస్‌లు ఎంతో కీలకమైనవని, రైతులకు అవసరమైన సమయంలో సహకారం అందించడం ద్వారా వ్యవసాయ రంగానికి అండగా నిలవాలని అన్నారు. పోచంపల్లి పీఏసీఎస్ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అర్ధ వార్షిక సర్వసభ్య సమావేశంలో పీఏసీఎస్ కార్యకలాపాలు, రైతులకు అందుతున్న సేవలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. రైతులకు మరింత చేరువగా పీఏసీఎస్ సేవలను తీసుకెళ్లేందుకు పాలకవర్గం ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని పలువురు సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, జూలూరు పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి, వలిగొండ పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ పక్కిర్ కొండల్ రెడ్డి, పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు భారత లవకుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొయ్యడ రజిని–శ్రీనివాస్, పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంగూరి పాండు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్, బీబీనగర్ మండల అధ్యక్షులు సూరకంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి నర్సింహారెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ధారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కాసుల అంజయ్య, కౌన్సిలర్లు కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, దేవరాయ కుమార్,వివిధ గ్రామాల సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ సీఈఓ బాల్ రెడ్డి, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నాణ్యమైన విద్యుత్ కోసం రైతుల రాస్తారోకో

మొదటిపేజీ తరువాయి





ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని నినాదిస్తూ, చెవిటి, మూగ ప్రభుత్వానికి ప్రతీకగా ఒక దున్నపోతుకు వినతిపత్రం అందించి తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి శ మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఆయకట్టు రైతాంగాన్ని రేవంత్ రెడ్డి సర్కారు, నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అడుగడుగునా క్షోభకు గురిచేస్తున్నారని, ఇందుకు వారు ముక్కు నేలకు రాయాలని ఆయన డిమాండ్ చేశారు. బొగ్గు, నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ రైతులకు కరెంటు ఇవ్వలేని అసమర్ధ స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు.సాగర్ డ్యామ్‌లో సరిపడా నీళ్లు ఉండి, కాలువల ద్వారా రైతుల చెరువులు నింపుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. అవినీతికి అలవాటు పడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉత్తుత్తి మాటలతో కాలాన్ని వెళ్లదీస్తూ, తన స్వార్ధ రాజకీయాల కోసమే సాగర్ ఆయకట్టు రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని ఆరోపించారు. గత జూన్ 25వ తేదీన సాగర్ నుంచి నీళ్లు వదిలినప్పుడు చెరువులు నింపాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, సాగర్ ఆయకట్టు రైతాంగానికి ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు రైతుల పక్షాన నిలబడి రాస్తారోకోలు చేసి, రాజీనామాలకు డిమాండ్ చేసిన తరుణంలో రెండో విడతలో నీరు వదిలారని తెలిపారు. అయితే, ఆ నీటిని కూడా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల పరిధిలోని సాగర్ ఆయకట్టు ప్రాంతాలకు ఇవ్వకుండా, కేవలం తన రాజకీయ అవసరాల కోసం పక్క జిల్లాలోని పాలేరుకు తరలించారని తీవ్రంగా మండిపడ్డారు. నీళ్లు లేని కాలువలపై, లిఫ్ట్‌ల పేరుతో కోట్లాది రూపాయల కుంభకోణాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్పడుతున్నారని, రైతుల పొలాలు ఎండిపోతుంటే ఆయనకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. కొద్ది రోజుల క్రితం నిర్వహించిన జాబ్ మేళా పేరుతో, హెలికాప్టర్లను షేర్ ఆటోల్లాగా వాడుకుంటూ సగం క్యాబినెట్‌ను తీసుకొచ్చి విహార యాత్రలు, ప్రదర్శనలు చేశారే తప్ప, కరెంటు, నీళ్లు లేక అల్లాడుతున్న రైతుల గోడు వినలేదని దుయ్యబట్టారు. పశువులు తాగడానికి, గ్రామాల్లో ప్రజలు తాగడానికి కూడా నీళ్లు లేక విలవిలలాడుతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లెదుటే ఉన్న వ్యవసాయాన్ని కాపాడుకోలేక, రైతులు అప్పుల పాలవుతూ, కిరాయికి జనరేటర్లు తెచ్చుకుని వేలాది రూపాయల డీజిల్ పోసుకుని పంటలను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. సాగర్ డ్యామ్‌లో నీళ్లు ఉన్నా రైతులకు ఇవ్వనని, అది తన 'తాత జాగీరు' అన్నట్లుగా మంత్రి అహంకారంతో మాట్లాడుతున్నారని, అసమర్థతను కప్పిపుచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు.. తానొక సైనికుడినని పదే పదే చెప్పుకునే ఉత్తమ్ కుమార్ రెడ్డికి నిజంగా దేశంపై, కర్షకులపై చిత్తశుద్ధి ఉంటే తన చేతకానితనానికి బాధ్యత వహిస్తూ తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాల్సిన అధికారాన్ని విహార యాత్రల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. తక్షణమే 24 గంటల కరెంటు, సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఐర్లాండ్‌లో ఉన్నత విద్య పూర్తి చేసి స్వదేశానికి వచ్చిన మధుకర్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

విదేశాల్లో ఉన్నత విద్యను పూర్తి చేసి స్వగ్రామానికి తిరిగి వచ్చిన మధుకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు దేగటి శ్రీను, మండడి చంద్రారెడ్డి, సట్టు గోపి, తంగేళ్ల శ్రీను, కస్తూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రావును విమర్శించే నైతిక హక్కు బీర్ల ఐలయ్యకు లేదు

## - మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య..

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై ఆరోపణలు.. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విమర్శలు

**నల్లగొండ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై పలు ఆరోపణలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యవహారాలు, భూముల ఆక్రమణలు, మట్టి, ఇసుక దందాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీర్ల ఐలయ్య తన ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం కావాలని కోరారు. అయితే, సమావేశంలో చేసిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు, సంబంధిత వ్యక్తుల వివరణలు స్వతంత్రంగా ధ్రువీకరించాల్సి ఉంది. దగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో వెంచర్ల పేరుతో సామాన్య ప్రజలను మోసం చేశారని, మాసాయిపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 726లో, రాజాపేట మండలంలోని సర్వే నంబర్ 32లో భూముల అభివృద్ధి లేకుండానే ప్లాట్ల విక్రయాలు జరిగాయని చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి సమీపంలో భూవివాదంలో జోక్యం చేసుకుని భూములు, క్రషర్ మిషన్‌ను తన అనుచరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, చెరువుల్లో అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలు, వివిధ శాఖల నుంచి నెలవారీ మామూళ్ల కోసం బెదిరింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

### ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ఆస్తులు, వాహనాలు పెరిగిన తీరుపై ప్రజలకు శ్వేతపత్రం విడుదల చేయాలని చిరుమర్తి లింగయ్య కోరారు. గతంలో మారుతీ 800 కారు ఉండగా



ప్రస్తుతం పలు ఖరీదైన వాహనాలు, హిటాచీలు, టిప్పర్లు ఉన్నాయని పేర్కొంటూ, ఈ ఆస్తుల వివరాలపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. యాదగిరిగుట్టలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు సంబంధించిన ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చిరుమర్తి లింగయ్య విమర్శించారు. రుణమాఫీ, రైతుబంధు, ఎరువుల సరఫరా, పంటల బోనస్ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. కృష్ణా నది జలాల వినియోగం, జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వం నీటిని వినియోగించుకుంటున్న తీరుతో పోల్చుతూ, తెలంగాణలో రైతులకు సాగునీరు ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకే కాంగ్రెస్ నాయకులు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ నాయకులను



ప్రజలు నిలదీసే పరిస్థితి వస్తుందని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తన స్థాయిని గుర్తుంచుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులపై విమర్శలు చేయాలని చిరుమర్తి లింగయ్య సూచించారు. పెద్ద స్థాయి నాయకులను విమర్శించడం ద్వారా తన స్థాయి పెరుగుతుందని భావించడం భ్రమేనని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై కూడా చిరుమర్తి లింగయ్య తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడి కార్యక్రమం, ఎమ్మెల్యేకు రాజకీయంగా కేసీఆర్ అందించిన సహకారం వంటి అంశాలను ప్రస్తావించారు. వేముల వీరేశం తన ఫామ్‌హౌస్ నిర్మాణానికి సంబంధించి భూవివాదంలో జోక్యం చేసుకున్నారని ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ అవసరం. బీఆర్ఎస్ శ్రేణుల ప్రైవేటు ఫామ్‌హౌస్‌లపై కాంగ్రెస్ నాయకులు పదేపదే ముట్టడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వేముల వీరేశం ఫామ్‌హౌస్‌ను ముట్టడిస్తామని చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన సమాధానం చెబుతారని అన్నారు.

# సంతోష్ నగర్‌లో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు

**నల్లగొండ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**



నకిరేకల్ పట్టణంలోని 13వ వార్డు ఆఫీసర్స్ కాలనీ సంతోష్ నగర్‌లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పోరండ్ల శివ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని





దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పరమేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ పంచామృతాభిషేకం నిర్వహించారు. మంగళవాయిద్యాలు, భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పరమేశ్వరుని కటాక్షం ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థనలు చేశారు. అదేవిధంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు పోరండ్ల శివ టీం సభ్యులు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికతతో ఉత్సవాలను నిర్వహిస్తూ, ప్రజల శ్రేయస్సు కోసం పూజలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పై సమగ్ర విచారణకు డిమాండ్

## - తహసిల్దార్ కు తక్కెళ్ళ పహాడ్ గ్రామస్తుల వినతి పత్రం





**నల్లగొండ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

శాలిగౌరారం మండలం తక్కెళ్లపహాడ్ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుతో పాటు గతంలో తమకు కేటాయించిన ప్లాట్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్థులు శాలిగౌరారం తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. 200304 సంవత్సరాల్లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో గ్రామంలోని నిరుపేదలకు ఒక్కొక్కరికి 150 గజాల చొప్పున ప్లాట్లు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం 2013 నుంచి 2017 వరకు సర్పంచ్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ పథకం ద్వారా గ్రామానికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు.అయితే, గతంలో తమకు కేటాయించిన ప్లాట్లలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టే సమయంలో తాము అభ్యంతరం వ్యక్తం చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆ సమయంలో అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు, అర్హత లేని వారికి గతంలో కేటాయించిన ప్లాట్లు అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.ప్రస్తుతం డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో అర్హత ఉన్న కొందరు నిరుపేదలకు ఇళ్లు దక్కలేదని, తమకు అనుకూలంగా ఉన్న వారికి ఇళ్లు కేటాయించినట్లు గ్రామస్థులు ఆరోపించారు. అర్హతలు ఉన్నప్పటికీ ఇళ్లు పొందలేకపోయిన వారి వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం న్యాయం చేయాలని కోరారు.ఈ నేపథ్యంలో డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియ, లబ్ధిదారుల అర్హతలు, గతంలో ప్లాట్ల కేటాయింపునకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించి విచారణ జరిపించాలని తహసీల్దారును గ్రామస్థులు కోరారు. అర్హత కలిగిన నిరుపేదలకు నిబంధనల ప్రకారం డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించడంతో పాటు, గతంలో తమకు కేటాయించిన ప్లాట్లపై కూడా న్యాయపరమైన నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మేధాల రాంబాబు, వేర్పుల రాము, వేర్పుల మహేష్, ఆనంతోజు బ్రహ్మచారి, పులిగిల్ల యాదగిరి, బాలయ్య, చొక్కల గోవిందమ్మ, తిరుపారి పార్వతమ్మ, నరేష్, రావుల లింగయ్య, తిరుపారి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంతో రైతులకు మేలు :జ్యోతి రెడ్డి లిజ్యోతి రెడ్డిఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము

**నల్లగొండ సెప్టెంబర్ 22 ; (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

రైతులు రసాయన ఎరువులు, పురుగు మందులపై అధికంగా ఆధారపడకుండా సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించేలా ప్రోత్స హించేందుకు జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నార్కట్పల్లిలో సహజ వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. జ్యోతి రెడ్డి దుడ్డిపాల, కర్నాటి వెంకన్న, ఏవో. గౌతమ్, ఏ ఈ ఓ శిరీష, తదితరులు పాల్గొని రైతులకు సహజ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భం గా రైతులకు సహజ వ్యవసాయం, నేల ఆరోగ్యం, సేంద్రియ ఎరువుల వినియోగం, దేశీ ఆవు ఆధారిత వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు రసాయన ఆధారిత వ్యవసాయంతో పెరుగుతున్న సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, నేల సహజ సారాన్ని కాపాడుకోవడానికి సహజ వ్యవసాయ పద్ధతులు ఉపయోగపడతాయని నిర్వాహకులు వివరించారు. జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ ఎరువును పంపిణీ చేశారు. రైతులు తమ పొలాల్లో సహజ వ్యవసాయ పద్ధతులను దశలవారీగా ఆచరణలోకి తీసుకు రావాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో సహజ వ్యవసాయంపై అవగాహన పెంచడంతో పాటు, ఆరోగ్యకరమైన నేల ఆరోగ్యకరమైన పంట ఆరోగ్యకరమైన సమాజంఅనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు. నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో , రైతులు స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# గణేషు నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**ఆలేరు సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో గణేషు నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మేనేజర్ జగన్మోహన్ మున్సిపల్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవాలు ప్రశాంతంగా సురక్షితంగా జరిగేలా చూడడంలో భాగంగా కీలక ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు నిఘ, నిమజ్జల ప్రాంతాలు, ముఖ్య కూడలిలో భద్రతను పర్యవేక్షించడానికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును ఎల్ఈడి లైట్ల వెలుతురు రాత్రి సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు వీధి దీపాలు ప్రత్యేక ఎల్ఈడి లైట్లను తనిఖీ చేశారు. బారికేట్ల ఏర్పాట్లు భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి మరియు ప్రమాదాలు జరగకుండా నిమజ్జన వేదికల వద్ద నిర్మించిన వారికేడ్ల పటిష్టతను సిబ్బందితో కలిసి స్వయంగా చూశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగాకుండా నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందిని కోరారు.



# ఆర్ఎస్ఎస్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహార కార్యక్రమం ఏర్పాటు

## - విఘ్నాలు తొలగించి విజయాలు అందించే దైవం వినాయకుడు

## - ఆర్ఎస్ఎస్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.





**దేవరకొండ, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి) :**

విఘ్నాలు తొలగించి విజయాలను అందించే దైవంగా వినాయకుడిని హిందూ సమాజం భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దేవరకొండ శాఖ కార్యకర్తలు అన్నారు. దేవరకొండ పట్టణంలోని 9 వార్డులో వినాయకునీ వద్ద ఆర్ఎస్ఎస్ దేవరకొండ శాఖ కార్యకర్తలు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుమాహా శయులకు గణపతి దేవుని ఆశీస్సులతో అల్పాహార కార్యక్రమాన్ని తీర్థప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా శాఖ వారు మాట్లాడుతూ......దైవ పూజలు, ధార్మిక క్రతువులను విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదాయాల్లో గణనాయకుడికి తొలి ప్రాధాన్యతను ఇస్తామని పేర్కొన్నారు.పిల్లలు, పెద్దలు అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజిస్తూ, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయ రంగం తిరిగి గాడిన పడాలని, పాడి పంటలతో రైతు కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా విఘ్నేశ్వరుడు ఆశీర్వదించాలని కోరుతూ ఏకదంతుడిని ప్రార్థిస్తునట్లు తెలిపారు. దేవరకొండ ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న శాఖ క్రమశిక్షణకు మారుపేరని విద్యా బుద్ధులు నేర్పుతూ దేశ రక్షణకు పాటుపడాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. దేవరకొండ ఆర్ఎస్ఎస్ శాఖ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వారు పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవి, సన్నీ, వెంకట్, వెంకన్న అలాగే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాగయ్య, రిపోర్టర్ జెట్టి శంకర్ యాదవ్,రామకృష్ణ బ్రహ్మచారి, రామాచారి యాదగిరి,నరసింహ చారి, మార మల్లయ్య,నగేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అయిలన్నను విమర్శించే స్థాయి మీకు లేదు

## - ప్రజల తీర్పును గౌరవించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

## - మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్

**ఆలేరు సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**



ఆలేరు,ఎమ్మెల్యే బీర్ల అయిలన్నపై విమర్శలు చేసే నైతిక స్థాయి కల్లూరి రామచంద్రారెడ్డికి లేదని మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి విశేష ఆదరణ పొంది సుమారు 50 వేల ఓట్లతో విజయం సాధించిన బీర్ల అయిలన్నను విమర్శించడం అంటే ఆకాశంపై ఉమ్మి వేసినట్టేనని వ్యాఖ్యానించారు.ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎమ్మెల్యే బీర్ల అయిలన్నకు బ్రహ్మరథం పడుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఆదరణ పొందుతున్న నాయకుడిపై తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా రాజకీయంగా ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు.గతంలో జడ్పీటీసీగా పోటీ చేసి ఓటమి చెందిన విషయాన్ని గుర్తు పెట్టుకుని, ప్రస్తుతం తన రాజకీయ స్థానం ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని పిక్క శ్రీనివాస్ సూచించారు. ముందుగా సొంత పార్టీలో తన స్థానం, ప్రజల్లో తనకు ఉన్న ఆదరణను ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన బీర్ల అయిలన్న ఎమ్మెల్యేగా ప్రజల మద్దతుతో విజయం సాధించడం కొందరికి జీర్ణించుకోవడం లేదని పిక్క శ్రీనివాస్ ఆరోపించారు. అందుకే ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా జీవితంలో ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు విమర్శలకే పరిమితమవుతున్నారో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు.2029 ఎన్నికల్లో కూడా బీర్ల అయిలన్నకు ప్రజల మద్దతు కొనసాగుతుందనే భయంతోనే కొందరు ఇప్పటి నుంచే విమర్శలకు దిగుతున్నారని పిక్క శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, నియోజకవర్గానికి అభివృద్ధి పనులు తీసుకురావడం, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని అన్నారు.ఎమ్మెల్యే అయిలన్నను విమర్శించడంపై సమయాన్ని వృథా చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలు, తప్పుడు ప్రచారాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన తర్వాత ఎన్ని విమర్శలు చేసినా ప్రయోజనం ఉండదని అన్నారు.ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల అయిలన్నకు అండగా నిలిచి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిక్క శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రజల తీర్పును అవమానించేలా వ్యవహరించకుండా ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని ఆయన కోరారు

# విద్య విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది

## - యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎక్స్ టెన్షన్ సెంటర్ మోడల్ అధికారి ధర్మ నాయక్

**ఆలేరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

విద్య అనేది విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని విద్యార్థుల్లో నైపుణ్యాలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు విద్యా విధానాలు అమలు చేస్తుందని యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎక్స్ టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి ధర్మానాయక్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆలేరు కేంద్రంలోని కౌన్సిలర్ల సమావేశం నిర్వహించాగా ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ 2026 విద్యా సంవత్సరానికి యూజీ పిజి డిప్లమా సర్టిఫికెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో ఉందని మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన కోర్సులు పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వ్యాపార అభివృద్ధి ఆవిష్కరణలు నైపుణ్య శిక్షణ మార్గదర్శకత్వం అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజారాం, కోఆర్డినేటర్ జ్యోతి, మరియు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు





# పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు అందించాలి

## - మంటలు చెలరేగి కార్మికులు అస్వస్థతకు గురైనా పట్టించుకోరా

## - ఎం ఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి

**ఆలేరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

పారిశుద్ధ్య కార్మికుల భద్రత కోసం వెంటనే రక్షణ కిట్లు అందించాలని సీపీఐ(ఎం) ఆలేరు పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు . మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఆలేరు పట్టణంలో బ్లీచింగ్ సున్నం మిక్స్ చేస్తుండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పలువురు పారిశుద్ధ్య కార్మికులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు.ప్రాణాలను పణంగా పెట్టి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస రక్షణ పరికరాలు లేకపోవడం ఆందోళనకరమన్నారు. బ్లీచింగ్ సున్నం, ఇతర రసాయన పదార్థాలతో పనిచేసే సమయంలో మాస్కులు, గ్లౌజులు, కళ్లద్దాలు, రక్షణ దుస్తులు తదితర భద్రతా సామగ్రిని అందించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు.కార్మికులు అస్వస్థతకు గురైన ఘటనపై మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే పారిశుద్ధ్య కార్మికులకు పూర్తి స్థాయి రక్షణ కిట్లు అందించడంతో పాటు, భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు.



# వార్డు సభ్యులు ఎర్ర శివశంకర్ అకాల మరణం

## - తిర్మలాపురం గ్రామంలో విషాదఛాయలు

**చింతపల్లి సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)**



చింతపల్లి మండలం తిర్మలాపురం గ్రామానికి చెందిన రెండవ వార్డు సభ్యులు ఎర్ర శివశంకర్ (36) మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో ఛాతీలో నొప్పిలేస్తుందని ఒక్కసారిగా కుప్పకులాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన దేవరకొండ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు తెలిపారు.మృతుడు స్థానిక ఎన్నికల్లో రెండుసార్లు వార్డు సభ్యునిగా పోటీచేసి గెలుపొందాడు.శంకర్ అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతుడికి భార్య ,6సంవత్సరాల బాలుడు ఉన్నాడు.

ప్రజాజ్యోతి

బుధవారం 23 సెప్టెంబర్ 2026

# చికిత్స కోసం ఆస్పత్రికి తరలింపు

**ఆలేరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో సర్పంచ్ జూకంటి అనిల్ , హుండ్లుము వివర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్ ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ వారి సహకారంతో మెగా హెల్త్ క్యాంపులో చికిత్స కోసం గుర్తించిన వారిని మంగళవారం బస్సులో హాస్పిటల్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కళ్లెపు మధు, జన్న రవి, బండి రమేష్, ఇక్కిరి సంపతు, చేనేత సహకార సంఘం సహాయ కార్యదర్శి ఉమా ఋషి, డైరెక్టర్ రాములు రామ రుషి , మాజీ ఉపసర్పంచ్ నీల రామన్న తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లిలో శ్రీ గణనాథుడిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్.ఘనంగా అన్నదానం

**నేరడగొమ్ము, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి) :**

నేరడగొమ్మ మండలం కొత్తపల్లి గ్రామంలో కొలువైన శ్రీ గణనాథుడిని బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో రమేష్ నాయక్ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గణనాథుని ఉత్సవ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రమేష్ నాయక్ ఆధ్వర్యంలో భక్తులకు, గ్రామ ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ గణనాథుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు లోకసాని తిరుపతన్న, నాయకులు పుల్ సింగ్, నరసింహ, కృష్ణయ్య, గన్నయ్య, యాదగిరి, ఇద్దయ్య గౌడ్, కోటయ్య, వార్డు సభ్యులు ఇద్దయ్య, కృష్ణ, అంజి, రమేష్, అనిల్, వినోద్, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కట్టాకొమ్ముతండాలో వరుస విషాదం

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఉద్యోగ హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ మండలం కట్టాకొమ్ము తండా గ్రామపంచాయతీలో వరుస మరణాలతో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబాన్ని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మంగళవారం పరామర్శించారు. కట్టాకొమ్ము తండాకు చెందిన నేనావత్ కార్తీక్ మృతి చెందిన కేవలం 20 రోజుల వ్యవధిలోనే, ఆయన తండ్రి నేనావత్ శంకర్ కూడా మరణించడంతో ఆ కుటుంబం కోలుకోలేని ఆవేదనలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్ బాధిత నివాసానికి చేరుకుని, మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. ఒకే కుటుంబంలో అతి తక్కువ కాలంలోనే తండ్రి, కొడుకు ఇద్దరినీ కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టబోమని, తమ ప్రభుత్వం మరియు తాను వ్యక్తిగతంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పిల్లల భవిష్యత్తుకు పూర్తి బాధ్యత తీసుకుంటామని చెప్తూ.. వారి చదువు, అర్హతలకు అనుగుణంగా తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కట్టాకొమ్ము తండా గ్రామ సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్, స్థానిక నాయకులు నేనావత్ శివయ్య, సబావత్ లక్ష్మీ గోవింద్, వార్డు సభ్యులు మూడవత్ సాగర్, నేనావత్ అనిత, రవి, నేనావత్ రాజశేఖర్, నేనావత్ సుజాత శంకర్, మూడవ అంతిరామ్, నేనావత్ రాజా, గూగుల శ్రీను తదితర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

## - హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్






**హాలియా,సెప్టెంబర్22(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ విశేషంగా రాణించాల్సిన అవసరం ఉందని హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్ పిలుపునిచ్చారు.హాలియా పట్టణంలోని 'టైమ్ స్కూల్' ప్రాంగణంలో,70వ 'స్కూల్ గేమ్స్ ఫెడరేషన్'(ఎస్జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులలోని క్రీడా ప్రతిభను గుర్తించి సరైన ప్రోత్సాహం అందిస్తే,వారు జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిల్లో అద్భుతంగా రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.క్రీడలు కేవలం గెలుపోటముల కోసమే కాకుండా,విద్యార్థులలో క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న పిల్లలను తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సహించాలని కోరారు. నియోజకవర్గ స్థాయి పోటీలకు ఆతిథ్యమిచ్చిన టైమ్ స్కూల్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలబాలికలకు నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, 5వ వార్డు కౌన్సిలర్ కరుణాసాగర్, టైమ్ స్కూల్ కరస్పాండెంట్ మంద నరేందర్ రెడ్డి,ఎస్ జి ఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీనివాస రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ కార్యదర్శి ఎం.సత్యనారాయణ, మాజీ డివిజనల్ కార్యదర్శి కె. వెంకట్రామ్ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడా నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా – బెజ్జం సాయి

## - నల్లగొండ జిల్లా సర్పంచుల సంఘం నూతన కార్యవర్గం నియామకం






**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామ సర్పంచ్ బెజ్జం సాయి (సైదులు) నియామకం అయ్యారు. హైదరాబాద్ లకిడికపూల్‌లోని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జం సాయిను నల్లగొండ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా నియమించారు. తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపులసత్య నారాయణ రెడ్డి బెజ్జం సాయికి నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన తోపాటు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చింతలపూడి భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చాట్ల చిరంజీవిలను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చింపుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని, సర్పంచులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంబంధితఅధికారులతో సమన్వయం చేసుకుంటూసమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని సర్పంచుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం సంఘం తరపునసమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా బెజ్జం సాయి మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీలో ఫోరం ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తన అనుభవాన్ని వినియోగించుకొని సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నల్లగొండ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తనను నియమించిన తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి కి, అలాగే తనపై విశ్వాసం ఉంచి మద్దతు తెలిపిన నల్లగొండ జిల్లా సర్పంచులందరికీ బెజ్జం సాయిహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల హక్కులు, సంక్షేమం మరియు గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని బెజ్జం సాయి తెలిపారు.

# విజేతలను అభినందించిన ఎన్ వి ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి):**

ఇటీవల జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్ మీట్లో విజేతలైన విద్యార్థినులను మంగళవారం నూకల ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి అభినందించి సన్మానించారు. కోదాడ ఎస్ఆర్ఎం ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి రైఫిల్ షూటింగ్ మీట్ లో పట్టణంలోని కేంద్రీయ విద్యాలయం చెందిన డి హర్షిత రాథోడ్ అండర్ -14, ప్రణతి,శ్రీలాస్య అండర్ -17లో, అండర్ 19 లో నిఖిల్ లు అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు ముందు మరింత ప్రతిభ చూపి ఒలింపిక్స్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వారికి సరైన మార్గ నిర్దేశం చేసిన కోచ్ సతీష్ ను ప్రత్యేకంగా అభినందించారు. నూకల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ విద్యార్థులు రాణించటానికి ఎంతగానో ఉపయోగపడిందని విద్యార్థుల తల్లిదండ్రులు కోచ్ నూకల వేణుగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడీలు వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, జనార్ధన్ అశోక చారి, నాగరాజు, గుడిపాటి కృష్ణ, పాతూరు శరత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా దివ్య లక్ష్మి

## - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతులమీదుగా అవార్డు ప్రధానం

**హాలియా,సెప్టెంబర్22(ప్రజా జ్యోతి)**

అనుముల మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న బొంతల దివ్య లక్ష్మికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారాన్ని దక్కించుకున్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆమె ప్రశంసా పురస్కారాన్ని అందుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూనే పాఠశాల సర్వంగీణ అభివృద్ధికి ఆమె చేసిన విశేష కృషిని గుర్తించి ఈ అవార్డుకు అధికారులు ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్,శ్రీపాల్ రెడ్డి,ఎస్పీ శరత్ చంద్ర పవార్, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి శశిధర్ రావు,మాజీ ఎంపీపీ ఏడుకొండలు పాల్గొన్నారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న దివ్యలక్ష్మిని ఆమె కుటుంబ సభ్యులు తోటి ఉపాధ్యాయులు కొత్తపల్లి గ్రామస్తులు ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి విద్యారంగానికి మరింత సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.



# ప్రతిఒక్కరూ వినాయకుని అనుగ్రహం పొందాలి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్

**డిండి, సెప్టెంబర్ 22,(ప్రజా జ్యోతి) :**

ప్రతిఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు నిండాలని, ఆ గణనాథుని దివ్య అనుగ్రహం అందరిపై ఉండాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ ఆకాంక్షించారు. డిండి మండలం, త్వోకలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త తండా, నెలబండ తండాలతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్నేశ్వర మండపాలను నేనావత్ కిషన్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విఘ్నాలు తొలగించి సకల విజయాలను ప్రసాదించే లంబోధరుని ఆశీస్సులు ప్రజలందరికీ లభించాలి. ఆధ్యాత్మిక భావన గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తండా ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీకి కుర్చీలు బహుకరణ పిఏసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్రెడ్డి

**ఆలేరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి ఆలేరు మండలం మందనపల్లి గ్రామ పంచాయతీకి ఆలేరు పి ఎస్ ఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి మంగళవారం 15 కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించరూ. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిమర్తి రేణుక నరసయ్య వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావును విమర్శిస్తే ఖబర్దార్

## - ముందు సంస్కారం నేర్చుకో ఐలయ్య - కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు

### - మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**ఆలేరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ రావడానికి 4 20 హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారం గద్దె ఎక్కినాక ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు 22 గంటల కరెంటు త్రీ ఫేసు ఇచ్చిన మాట నిజం కాదా అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలన మంచిగా లేదని మోటకొండూరు మండలంలో హరీష్ రావు సమక్షంలో కొన్ని వందల మంది బిఆర్ఎస్ పార్టీలో చేరి క్రమంలో రైతులను ఉద్దేశించి ఆలేరు నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామానికి అయినా 10 కరెంటు ఇస్తున్నారా అని నిలదీశారు. కేవలం 7 గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారని గల మెత్తారు. అందుకు హరీష్ రావు మీద స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తప్పుడు మాటలు మాట్లాడుతూ రైతులను తప్పుదోవ పట్టించే విధంగా చూస్తున్నాడన్నారు. ముందు మంచి సంస్కారం నేర్చుకొని మాట్లాడడం ప్రారంభించాలన్నారు. హరీష్ రావు పై ఏమైనా చిల్లర మాటలు మాట్లాడితే ఖబర్దార్ ఐలయ్యా అని హెచ్చరించారు. ఆలేరు నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామానికి వెళ్లిన ఏడు గంటలకు కన్నా ఎక్కువ త్రీఫేస్ కరెంటు వస్తే చర్చకు సిద్ధమనరూ. ఏడు గంటల కరెంటులో లో వోల్టేజ్ సమస్య ఉందన్నారు. కెసిఆర్ 22 గంటల త్రీఫేస్ కరెంటు ఇవ్వడంతో రైతులు అధికంగా పంట సాగు చేశారన్నారు. ఇప్పుడు కరెంటు ఇవ్వమంటే వ ఎల్ నీవో ప్రాబ్లం గుంటి సాకులు చెబుతున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గం లో రైతులు అన్నమో రామచంద్ర అని అంటున్నారన్నారు. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టారన్నారు. రైతు బీమాను రద్దు చేశారన్నారు. ఎరువుల కోసం మళ్లీ పడి కాపులు కాస్తున్నారు అన్నారు. నీ సొంత గ్రామమైన సైదాపురం గ్రామానికి వెళ్లి రైతులను అడుగుదామన్నారు. రాత్రి సమయంలో త్రీ పేస్ కరెంటు వస్తుందా ఒకసారి ఏ ఊరికి వెళ్లి చూసావని ఎద్దేవా చేశారు. రాత్రిపూట కరెంటు వస్తే చల్లదనానికి ఒక మడి ఎక్కువ పంట సాగు చేయొచ్చని అదేవిధంగా చివరి మడి దాక నీరు అందుతుందన్నారు. రాత్రిపూట అసలు త్రి ఫేస్ కరెంటు లేదని అది కూడా ఉదయం ఎనిమిది గంటలకు ఇచ్చి సాయంత్రం 4 గంటలకు బంద్ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా పాలన కాదు రాక్షసు పాలన అన్నారు. గతంలో యూరియా తీసుకోవాలంటే ఆటో డ్రైవర్లకు డబ్బులు ఇస్తే వారు పిఎసిఎస్ గోదాం దగ్గరికి వచ్చి యూరియాని తీసుకెళ్లి రైతుల బాలు దగ్గర వేసే వారన్నారు. ఇప్పుడు రైతులకు యాపు పెట్టి యూరియా కోసం తిప్పలు పడుతున్నారన్నారు. హరీష్



రావు తప్పుడు మాటలు మాట్లాడలేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా పెద్దవారిని గౌరవించి మాట్లాడాలని బీర్ల ఐలయ్యకు సూచనలు ఇచ్చారు. మోట కొండూరు చెరువు కూడికతీత కోసం నాలుగు కోట్లు మంజూరు చేశారన్నారు. అక్కడి రైతాంగం వారికి కృతజ్ఞతలు చెప్పిన మాటలు గుర్తులేవన్నారు. మోటకొండూరు మండలం కాకముందుకు ఆ గ్రామానికి మూడు కోట్ల రూపాయలతో గోదాములు కట్టించిన మాట వాస్తవం కాదా అన్నారు. హరీష్ రావు ఆలేరు నియోజకవర్గంలో ప్రతి మండలానికి మూడు కోట్ల చొప్పున గోదాములు కట్టించిన మహానుభావుడు హరీష్ రావు అన్నారు. వారి గురించి మాట్లాడే అర్హత మీరు కోల్పోయారన్నారు

# అర్హులందరికీ చేయూత పెన్షన్లు అందాలి

## - మున్సిపల్ కమిషనర్ కే రవీందర్ రెడ్డి

**హాలియా,సెప్టెంబర్22(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పెన్షన్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను హాలియా పురపాలక సంఘ పరిధిలో నూతనంగా సమర్పించిన దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియ వేగవంతంగా చేశారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని 9వ వార్డుల్లో మంగళవారం జరుగుతున్న దరఖాస్తుదారుల ఎంక్వయిరీ ప్రక్రియను హాలియా మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడిని ఖచ్చితంగా గుర్తించేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర వివరాలను సేకరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా విచారణ ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు మురళి,వెంకట్రాం రెడ్డి,వార్డు కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు, మున్సిపల్ సిబ్బంది సైదులు, కల్పన,ఈశ్వరి భాయ్, వెంకటేశ్వర్లు,సాయి,చారి,గౌస్ బాబా తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి మరచిన పాలకులు ప్రైమరీ పాఠశాలలో పిల్లలు ఫుల్... ఉపాధ్యాయులు నిల్

## - ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి):**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద మధ్య తరగతి విద్యార్థులు పాఠశాలలో అనేక సమస్యలతో సవాసం చేస్తూ విద్యను కోనసాగిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటి వరకు విద్యార్థులకు కేవలం ఒక జత యూనిఫాం ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద మధ్యతరగతి విద్యార్థులకు సరైనా మౌళిక సదుపాయాలు కల్పించకుండా,కడుపు నిండా భోజనం అందించకుండా ఏ విధంగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు లక్ష ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు కారణం అయ్యాయని అన్నారు. దేశంలో నరేంద్ర మోడిహటావో స్కూల్ బచావో అనే నినాదంతో విద్యార్థులు హక్కుల సాధన కోసం విద్యా ర్థులు ఉద్యమించాలన్నారు. దేశంలోనేపాఠశాలల మూసివేతలో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది అంటే కారణం పాలకులు కాదా అని ప్రశ్నించారు. పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ తీసుకొని ఉపాధ్యాయులను, అటెండర్లను నియమించకుండా జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి కాలయాపన చేయడం సమంజసం కాదని అన్నారు. పాఠశాలల సమస్యలు, నిరుద్యోగుల సమస్య పరిష్కారం చేయకుంటే జిల్లా వ్యాప్తంగా బలమైన సమరశీల పోరాటాలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐమిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్,ధీరావత్ వీరన్న ,ప్రసన్న,రెమడాలరఘూన్సీ,సమీర్ ,శివ, తదీతరులుపాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
బుధవారం 23 సెప్టెంబర్ 2026

# గోనబోయినపల్లిలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు: పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

**డిండి, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గం, డిండి మండలం గోనబోయినపల్లి గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ





ఉత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని, గ్రామ ప్రజలందరికీ మేలు జరగాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో డిండి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించాను. గోనబోయినపల్లి గ్రామంలో యువత అంతా ఐక్యంగా, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ గణేష్ ఉత్సవాలను నిర్వహించడం నిజంగా అభినందనీయం. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# ఏ ఐ కె ఎం ఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

## కొలనుపాక లో మహాసభల పోస్టర్,కరపత్రాలు ఆవిష్కరణ

**ఆలేరు సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

ఖమ్మం లో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు జరుగు అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)అఖిల భారత స్థాయి 4 వ మహాసభలను విజయవంతం చేయాలని ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ రైతు.కూలీలను కోరారు.మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక లో ఏ ఐ కె ఎం ఎస్ అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ గోడ ప్రతులను,కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భిక్షపతి,కుమార్ మాట్లాడుతూ ,ఖమ్మంలో జరుగనున్న ఏ ఐ కె ఎం ఎస్ అఖిల భారత స్థాయి 4 వ మహాసభలు,కేంద్రంలో బీ జే పీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలతో రైతాంగం,వ్యవసాయ రంగం అత్యంత ప్రమాదంలో పడిన ప్రతికూల పరిస్థితులలో ఈ మహాసభలు జరుగుతున్నాయని,బడా కార్పోరేట్ సంస్థలకు,సామ్రాజ్యవాద దేశాలు ముఖ్యంగా అమెరికా తో భారత ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందం వల్ల కలిగే నష్టాలు, దేశీయ వ్యవసాయ ఉత్పత్తులు గిరాకీ లేక, అమ్ముడుపోక సర్వం విదేశీ వస్తువులపైననే ఆధారపడే ఒక దుర్మార్గపు స్థితి రాబోతున్న క్లిష్ట పరిస్థితుల్లో ఈ జాతీయ మహాసభలను జరుపుకుంటున్నామని, ఈ మహాసభలలో కేంద్రంలోని బీ జే పీ మోడీ ప్రభుత్వం,వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల రైతాంగ, ప్రజా




వ్యతిరేక విధానాలపై సంగ్రమైన చర్చలు జరుగుతాయని, అనంతరం భవిష్యత్ కార్యాచరణను ప్రకటించడం,రాబోయే కాలంలో ఒక బలమైన ప్రజా,రైతాంగ ఉద్యమాన్ని నిర్మించుటకు అడుగులు ముందుకు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు మామిడల సోమయ్య, జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, జిల్లా నాయకులు బర్మ బాబు,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు,నాయకులు యెర్రంబెల్లి అయిలయ్య, పైస రామదాసు,మామిడాల ప్రవీణ్,మామిడాల మహేష్, బాల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి ప్రత్యేక పూజలు

## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

**ఆలేరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో కురుమ సంఘం దగ్గర రామ్ శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ హాజరై పూజలో పాల్గొని విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలేరు ప్రజలు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖంగా ఉండాలని కోరారు. అనంతరం బిక్షమయ్యగౌడ్ యువసేన అధ్యక్షుడు గోరెమియ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పో రెడ్డి శ్రీనివాస్, మాజీ జిల్లా ఆత్మ చైర్మన్ నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేష్, పంతం కృష్ణ, యటా శివ ,మధు, రామకృష్ణ హరినాథ్ ఉప్పలయ్య భరత్, శ్రీకాంత్, ప్రవీణ్, భరత్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుడిపల్లి 10వ వార్డులో ఘనంగా గణనాధుడి పూజలు: రూ.10,116/- చందా అందజేసిన సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**గుడిపల్లి, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి) :**

గుడిపల్లి గ్రామంలోని 10వ వార్డు నడింబాయ్ గూడెం లో నెలకొల్పిన గణనాథుడిని మంగళవారం గుడిపల్లి సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీను దర్శించుకున్నారు. 10వ వార్డు సభ్యురాలు శ్రావణ్య శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజా మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీను స్వామివారికి ప్రత్యేక హారతులు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వినాయక నవరాత్రి ఉత్సవాల కమిటీ నిర్వాహకులకు రూ. 10,116/- (పదివేల నూట పదహారు రూపాయలు) నగదు చందాను వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ, బోడ నాగరాజు, రవికుమార్, మరియు 10వ వార్డు ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# రైతుల పంటలు ఎండిపోతుంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్ట్ చేస్తారా?

## - ప్రభుత్వ తీరుపై బీజేపీ నకిరేకల్ పట్టణ అధ్యక్షుడు గర్రె మురళీమోహన్ ఆగ్రహం

**నల్లగొండ, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**



జూరాల ప్రాజెక్టు పరిధిలో సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోతున్న పరిస్థితుల్లో వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సాగునీటిని విడుదల చేయించేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును అరెస్ట్ చేయడాన్ని బీజేపీ నకిరేకల్ పట్టణ అధ్యక్షుడు గర్రె మురళీమోహన్ తీవ్రంగా ఖండించారు. రైతుల పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా, రైతుల పక్షాన నిలబడి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యంపై మచ్చ అని ఆయన విమర్శించారు.రైతులకు న్యాయం జరిగే వరకు గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గర్రె మురళీమోహన్ హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్, డిండిఎస్ఎల్‌బీసీతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టుల పరిస్థితిపై సమగ్రంగా స్పందించాలని డిమాండ్ చేశారు. పంటలను కాపాడేందుకు అవసరమైన సాగునీటిని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి కళ్యాణ మహోత్సవం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో మంగళవారం 51వ,వార్షిక గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత నేత్రపర్వంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా తెల్లవారుజాము నుంచే ఆలయంలో విశేష పూజలు ప్రారంభ మయ్యాయి.స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలునిర్వహించి, భారీ గజమాలలతో అలంకరించారు. అనంతరం లోక కల్యాణార్థం భక్తుల సమక్షంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం, మృత్యుంజయ హోమం, నవగ్రహ హోమాలను వైభవంగా జరిపించారు.వేద పండితులు బ్రహ్మశ్రీ కొడవంటి ప్రవీణ్ శర్మ, బ్రహ్మశ్రీ దాములూరు రవి శర్మల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారి కల్యాణ తంతును శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.ఆలయ కమిటీ చైర్మన్ తిరునగర్ శ్రవణ్ పద్మజ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కల్యాణ మహోత్సవానికి పట్టణ నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జంగాల కాలనీలో గణనాథుడిని దర్శించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

- గణేష్ మహారాజ్ దివ్య అనుగ్రహం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ.

**దేవరకొండ, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణంలోని 6వ వార్డు జంగాల కాలనీలో భక్తిశ్రద్ధలతో కొలువుదీరిన శ్రీ వినాయక స్వామివారిని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కాలనీవాసులకు, భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ మహారాజ్ దివ్య అనుగ్రహం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. దేవరకొండ పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ గణనాథుడిని ప్రార్థించినట్లు కిషన్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ తో పాటు స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

**రామన్నపేట, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

మండలంలోని లక్ష్మాపురం గ్రామ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్టార్ సూపర్ వైజర్ ధనమ్మ , గ్రామ సర్పంచ్ పులిపలుపుల సునీత , హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ మోహన్ , ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నసీబ్ , వివో వరలక్ష్మి హాజరయ్యారు. అంగన్వాడీ టీచర్లు పవిత్ర వాణి,కౌసల్య,చంద్రకళ, అంగన్వాడీ ఆయాలు అనిత, కౌసల్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ పిల్లలు, తల్లులు మరియు కుటుంబ సభ్యులందరూ చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ విటమిన్లు లభించే ఆహారాన్ని తయారు చేసుకుని తినాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు బరువుకు తగ్గ ఎత్తు పెరగాలని, ఆహారపు అలవాట్లలో భాగంగా ఆకుకూరలు, పండ్లు, పప్పులు, కూరగాయలు, గుడ్లు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి ఆహారం తీసుకోవడం వలన రక్తహీనత రాకుండా ఉంటుందని, గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటే ఆరోగ్యమైన బిడ్డకు జన్మనిస్తారని వివరించారు.



## లింగాల రాములు జ్ఞాపకార్థంగా అన్నదానం

**నార్కట్ పల్లి , సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన కీ శే" లింగాల రాములు జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు కలిసి బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 650 రోజున అన్నదాన కార్యక్రమం జరిపించారు.కుటుంబ సభ్యులు మాట్లాడుతూ...మా నాన్న మా కుటుంబన్ని ఎంత ప్రేమించాడో, సమాజాన్ని కూడా అంతే ప్రేమించేవారు, వారి కష్టసుఖాలలో తోడుగా ఉండే వారు, మా నాన్న ఎంతో కష్టపడి మమ్మల్ని ఇంత పెద్దగా తీర్చి దిద్దరు, వారి ఆత్మ చల్లగా ఉండాలి అని,పితృదేవతలు, వారి దీవెనలు మా ముందు తరాలకు కావాలి కాబట్టి వారు మా నుండి దూరమైనా, జ్ఞాపకాలు చెరిగిపోలేదు, మేం ఆర్థికంగా లేకపోయినా ఇతరులకు సహాయం చేసే స్నేహ గుణం నేర్పారు,మా నాన్న గారు ఆ స్ఫూర్తి తోనే ఈ రోజు 100 మంది నిరుపేదల ఆకలి తీర్చటం జరిగింది.ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో లింగాల శేఖర్, కొత్తూరు నవీన్,లింగాల అభిరామ్,మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చెరువుగట్టు దేవాలయం హుండీ లెక్కింపు

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు మంగళవారం అమ్మవారి ఉండి ఆదాయం 4,69,410, మరియు గట్టు పైన స్వామి వారి ఉండి ఆదాయం రూ. 34,84,132/- అక్షరాల 39 లక్షల 53 వేల 542 రూపాయల ఆదాయం వచ్చినట్లు మరియు అన్నదానం రూ. 37 వేల 771 వచ్చినట్లు ఆలయ ఈవో మీడియా సమావేశంలో తెలిపారు.

## ఒకవైపు వర్ష భావంమరోవైపు విద్యుత్ కోతలు

**నూతనకల్..సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**




వ్యవసాయానికి 15 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా మంగళవారం రైతులతో కలిసి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు.. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు 24 గంటల కరెంట్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. నీటి కొరత కారణంగా ఎండిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి ఎకరా పంటకు 30 వేల రూపాయలు పంట నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పులుసు సత్యం, బత్తుల జనార్ధన్, అంజపెల్లి లక్ష్మయ్య, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, బద్దం ఇంద్రసేనారెడ్డి, బాణాల విజయ రెడ్డి, కూసు బాలకృష్ణ, బత్తుల తిరుమలేష్, సోమయ్య, తొట్ల శేఖర్, సామ ప్రభాకర్, బిక్కి రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# కల్మేట్ తండా తాగునీరు సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలి




**పాలకవీడు, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** పాలకీడు మండలం కల్మేట్ తండాలో తాగునీరు, సాగునీటి సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు ఆధ్వర్యంల మంగళవారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చిన



టీఆర్ఎస్/బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు. కల్మేట్ తండా ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని తాగు, సాగు నీటి కోసం బాధ పడుతుంటే కాంగ్రెస్ నాయకులు ఇటువైపు రాకపోవటం బాధాకరం అని అన్నారు. కృష్ణనదికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతానికి కనీస అవసరాలకు నీళ్లు లేకపోవటంతో మహిళలు కాళీ బిందెలతో రోడ్డెక్కటం కాంగ్రెస్ నాయకులకు కని పించటం లేదా అని అన్నారు. పంటలు ఎండిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని వరి పంట కు ఎకరానికి 50వేలు, పత్తి పంటకు లక్ష రూపాయలు, మిర్చి కి ఐదు లక్షలు చొప్పున ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల చివరలోగా సాగర్ నీటితో చెరువులు నింపాలని లేని యెడల బిఆర్ఎస్ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చ రించారు.

### మహిళలు ఆవేదన

ఈ నిరసన కార్యక్రమంలో కొందరు మహిళలు మైకు గుంజుకొని మా తండాలో నీళ్ల సమస్య గురించి చెప్పుకోటానికి కూడా ఏ నాయకులు ఇటు రావటం లేదని, ఓట్ల కోసం వచ్చి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నాయకులకు మా కష్టాలు కనపడటం లేదా అని ఆవేశం వ్యక్తం చేశారు.

### సాగునీటి సమస్యలకు పరిష్కార మార్గాలు



కోమటికుంట చెరువు కల్మేట్ తండా చెక్‌డ్యామ్

కల్మేట్ తండా ప్రజలకు తాగునీరు, సాగునీటి కొరత లేకుండా ఉండాలంటే కల్మేట్ తండా చెక్‌డ్యామ్‌లో నీరు నిల్వ ఉండాలి,కోమటికుంట చెరువుకు సాగర్ కాలువ నీరు వచ్చేలా సౌకర్యం కల్పిస్తే కోమటికుంట, జాన్‌పహాడ్, చెరువు తండా, కల్మేట్ తండా ప్రాంతాలకు నీటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజల తాగునీరు, సాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి టీఆర్ఎస్/బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కల్మేట్ తండా ప్రజలకు, రైతులకు సంఘీభావం తెలిపారు.

కల్మేట్ తండాలో తాగు, సాగు నీళ్ల సమస్య పై ఆగస్టు 25న ప్రజా జ్యోతి లో వచ్చిన వార్త పేపర్ కటింగ్లతో నిరసన చేయడం పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## గోవిజ్ఞాన్ పరీక్షకు విద్యార్థులు సిద్ధం కావాలి: ఇన్‌చార్జి హెచ్‌ఎం జనార్దన్‌రెడ్డి

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి):** గోవు విశిష్టత, మనిషి జీవన విధానంలో గోవు పాత్ర, గోవు ద్వారా లభించే ప్రయోజనాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించు కోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మల్లెల జనార్దన్‌రెడ్డి అన్నారు. గోసేవ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెలలో నిర్వహించనున్న గోవిజ్ఞాన్ పరీక్ష2026లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు.



గోవు ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, పాడి పరిశ్రమతో పాటు మన జీవన విధానంలో గోవు పోషిస్తున్న పాత్రపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పరీక్షలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 5 వేల నగదు బహుమతి, రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థికి రూ. లక్ష నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో గోసేవ తెలంగాణ సమితి ప్రతినిధి సంతోష్ శర్మతో పాటు ఉపాధ్యాయులు కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్ నాయక్, సైదులు, అశోక్‌కుమార్, సైదా, సరస్వతి, శ్రీదేవి, నీరజ, వెంకట్, వసుంధర, ప్రభావతి, నాగమణి, సుధాకర్, కవిత, శోభారాణి, రాధిక, సువర్ణ, జగదీశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, స్వాతి, దస్రు, ఆంజనేయులు, నరేష్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్

- కరివిరాల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్
- పోషకాహారంపై అవగాహన కల్పించిన సర్పంచ్ మరోజు పార్వతమ్మ

**నడిగూడెం, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** మండలంలోని కరివిరాల గ్రామ పంచాయతీ పరిధిలోని 1, 2వ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్‌వైజర్ సరిత, కరివిరాల సర్పంచ్ మరోజు పార్వతమ్మ వెంకటాచారి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మరోజు పార్వతమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తక్కువ ఖర్చుతో లభించే పోషక



విలువలున్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. రాగులు, జొన్నలు, సజ్జలు, బెల్లం, పల్లీలు, పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లులు, పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఆర్. సరిత, జి. సువర్ణ, జి. సీతమ్మ, ఎన్. భాగ్యలక్ష్మి, ఆయాలు బెజవాడ అంజమ్మ, ఎస్‌కే రహీమున్నిసా బేగం, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చే దిశగా సర్కారు అడుగు!

## - నిరుపేదలకు సన్న బియ్యం.. అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు
## - ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి





**నడిగూడెం, సెప్టెంబర్22 ,ప్రజాజ్యోతి:**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. పేదల ఆకలి తీర్చేందుకే తెలంగాణలో నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య ఫంక్షన్‌హాల్‌లో తహసీల్దార్ ఎల్. మంగ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు మంజూరు కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రేషన్ కార్డులు లేని అర్హులైన నిరుపేద కుటుంబాలకు కొత్త కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి కార్డు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, ఆర్డీవో సూర్యనారాయణ, స్థానిక సర్పంచ్ దున్నా శ్రీనివాస్, సర్పంచుల ఫోరం కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి, సర్పంచులు గోసుల రాజేష్, కంభంపాటి సరిత చైతన్య, వేల్పుల సోమయ్య, దాట్ల నాగేశ్వరరావు, ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, చక్రాల ఉమా పిచ్చయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొక్క బిక్షపతి, ఉప సర్పంచులు ఎలుగూరి నాగరాజు, నలమాద వీరబాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు.

# చెన్నకేశవపురంలో స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమం ప్రారంభం

- ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన
- సర్పంచ్ గోసుల రాజేష్

**నడిగూడెం, సెప్టెంబర్22, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండలం చెన్నకేశవపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమాన్ని సర్పంచ్ గోసుల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు మరింత పారదర్శకంగా, సులభతరంగా రేషన్ సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వానికి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి సర్పంచ్ గోసుల రాజేష్‌తో పాటు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రేషన్ డీలర్, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మోత్య తండాలో శ్రీ గణనాథుని దర్శించుకుని, మహా అన్నదానం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్ నాయక్

**చందంపేట, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గం, చందంపేట మండలం మోత్య తండాలో కొలువైన శ్రీ గణనాథుని బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ నాయక్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని, స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు.దర్శనానంతరం గణనాథుని ఉత్సవ కమిటీ సభ్యులు వడ్త్య రమేష్ నాయక్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం వడ్త్య రమేష్ నాయక్ ఆధ్వర్యంలో తండాలో భక్తుల కొరకు ఏర్పాటు చేసిన 'మహా అన్నదాన' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ అన్నదానంలో తండా ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలం మాజీ అధ్యక్షుడు లోకసాని తిరుపతన్న, ప్రముఖ నాయకులు పుల్ సింగ్ నాయక్, నరసింహ నాయక్, శంకర్, జబ్బార్, సేవలు, బిక్కు, రాందాస్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# గన్నెపల్లిలో ఘనంగా గణేష్ దర్శనం, అన్నదానం

## భక్తులకు స్వయంగా వడ్డించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్







**గుడిపల్లి, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి) :**

లోక కల్యాణార్థం, ప్రజల క్షేమం కోసం కొలువుదీరిన బొజ్జ గణపయ్య దివ్య అనుగ్రహం ప్రతిఒక్కరిపై ఉండాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంతోషంగా వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.గుడిపల్లి మండలం గన్నెపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన బృహత్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు స్వయంగా అన్నదానం వడ్డించారు.ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ... విఘ్నేశ్వరుని ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, అభివృద్ధి నిండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణం నెలకొల్పిన ఉత్సవ నిర్వాహకులను, యువతను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేతావత్ భీల్యానాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, దేవరకొండ పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# "కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు... అన్నదాతల గోస!"

- రైతులకు ఇచ్చే కరెంటెంతో లాగ్‌బుక్ తీసి చూపాలి
- పంటలు ఎండిపోతుంటే సర్కారు మొద్దునిద్ర వీడదా?
- స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి రైతుల బాధలు పట్టవా?
- చౌటుప్పల్‌లో డీఈ ఆఫీస్‌కు తాళం వేసిన రైతులు
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి







**చౌటుప్పల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, నిరంతర నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామంటూ చేస్తున్న ప్రచారమంతా పచ్చి బూటకమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కరెంటు కోతలతో పంటలు ఎండిపోతుండటాన్ని నిరసిస్తూ మంగళవారం చౌటుప్పల్ విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ఆయన పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, కార్యాలయానికి తాళం వేశారు.ఈ సందర్భంగా కూసుకుంట్ల మాట్లాడుతూ.. గత కేసీఆర్ హయాంలో రైతులు ఎన్నడూ కరెంటు కోసం రోడ్డెక్కిన పరిస్థితి రాలేదని, కానీ కాంగ్రెస్ సర్కారు రాగానే మళ్లీ పాత రోజులు దాపురించాయని మండిపడ్డారు. నిరంతర విద్యుత్ పేరిట అన్నదాతలను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. పంట పొలాల్లో మోటార్లు నడవక, సరైన సమయానికి నీరందక వేలాది ఎకరాల్లో పంటలు కళ్లముందే ఎండిపోతుంటే రైతులు గుండెలు బాదుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు కరెంటు వస్తుందో తెలియక రైతులు బావుల వద్ద రాత్రంతా పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. రైతులకు రోజూ ఎన్ని గంటలపాటు నిరంతరాయంగా కరెంటు ఇస్తున్నారో లాగ్‌బుక్‌ను బయటపెట్టే దమ్ము ప్రభుత్వానికి, విద్యుత్ అధికారులకు ఉందా అని నిలదీశారు.నియోజకవర్గంలో పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి రైతుల బాధలు కనీసం పట్టకపోవడం సిగ్గుచేటని కూసుకుంట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల గోసను గాలికొదిలేసి, కళ్లముందే పంటలు ఎండిపోతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అన్నదాతల కన్నీళ్లు తుడువలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు రైతుల ఉసురు తగలక మానదన్నారు.అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగానే డీఈ కార్యాలయానికి తాళాలు వేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని, స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వెంటనే చొరవ తీసుకుని వ్యవసాయానికి నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులను, స్థానిక ఎమ్మెల్యేను పల్లెల్లో తిరగనివ్వకుండా రైతులతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డ్స్ పంపిణీ



**నూతనకల్..సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

పేద ప్రజల కడుపు నింపడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్షమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.. మంగళవారం మండల పరిధిలోని బక్క హేమల తండా, మిర్యాల, లింగంపల్లి గ్రామాలలో స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి, సర్పంచులు గుగులోత్ కృష్ణా నాయక్, అనంతుల శీను, మాదాసు వెంకన్న, లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# గోరింకలపల్లి గ్రామంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు

**నల్లగొండ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ నియోజకవర్గం: గోరింకలపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, నర్సింగ్, ఎల్లయ్య గౌడ్, మహేందర్ రెడ్డి, గాజుల శ్రీనివాస్, రమేష్, శెట్టిపల్లి సీనయ్య, శంకర్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నా.





# ముక్తాపూర్‌లో భక్తి.. ధ్యానం.. ఆధ్యాత్మిక చైతన్యం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం గణపతి మండపం వద్ద గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ధ్యాన తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ధ్యానం యొక్క ప్రాముఖ్యత, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆధ్యాత్మిక చింతనపై అవగాహన కల్పించారు. కొద్దిసేపు ధ్యానం చేయడం ద్వారా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడంతో పాటు ఒత్తిడిని తగ్గించుకుని సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. గణపతి మండపంలో భక్తి వాతావరణం మధ్య నిర్వహించిన ఈ ధ్యాన కార్యక్రమానికి స్థానికులు, యువత, భక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాలను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా ఆధ్యాత్మికత, మానసిక ప్రశాంతతను పెంపొందించే కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. అనంతరం ధ్యాన నిర్వహకులను ఘనంగా సన్మానించారు.





# కబడ్డీలో సత్తా చాటిన బాలికలు

### - జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ఐ పోటీలకు ఎంపిక..

### జాతీయస్థాయికి ఎదగాలి: ప్రిన్సిపాల్ వాణి

**నడిగూడెం, సెప్టెంబర్22, ప్రజాజ్యోతి :**

నియోజకవర్గ స్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీల్లో కబడ్డీలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన అండర్14, అండర్17 బాలికలను స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మంగళవారం అభినందించారు. కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులు ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, నిరంతర సాధనతో క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రతిరోజూ సాధన చేస్తూ పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# - లంబోదరుని సేవలో కొత్త రమేష్ పద్మ దంపతులు

### - భక్తులకు అన్న ప్రసాదం వితరణ ఏర్పాటు.

**గుండాల సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని యాదాద్రి జిల్లా, గుండాల మండల కేంద్రంలోని బస్టాండ్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అన్నప్రసాద వితరణ దాత కొత్త రమేష్ పద్మ దంపతులు ఏర్పాటు చేశారు. లంబోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్థానికులకు దంపతులు అన్న ప్రసాదాన్ని అందించారు. పలువురు భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయికుమార్, ఎస్సై సైదులు, కమిటీ సభ్యులు సామిశెట్టి శ్రీనివాస్, బజ్జూరి నాగరాజు, బజ్జూరి కిరణ్, చిటుకుల నరసింహులు, బుక్క బాలలింగం, మెడోజు నరసింహ చారి, పరమేశ్వరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం..

**నూతనకల్..సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని పెద్దనేమిల గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని సర్పంచ్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డిలు అన్నారు.. మంగళవారం మండల పరిధిలోని పెద్దనేమిల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి దిర్శనపెల్లి, బిక్కుమల్ల, మాచనాపల్లి గ్రామాల నుండి ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.. సుమారు 165 మందికి ఎక్స్రేలు చేయడం జరిగిందని తెలిపారు.. క్యాంపుకు సహకరించిన వైద్య సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు..



# ఈనెల 26న అయ్యప్ప స్వామి భక్తుల సమావేశం

**హుజుర్నగర్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

పట్టణంలోని శివాలయ ప్రాంగణంలో ఈనెల 26న అయ్యప్ప స్వామి భక్తుల సమావేశం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ , వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు తెలిపారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సంబంధించి భూమి పూజ, శంకుస్థాపన విషయాలపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి భక్తులు, అన్ని వర్గాల ప్రజలు సమావేశానికి విచ్చేసి తమ విలువైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. సమావేశంలో నిర్మాణ కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్, పశ్య శ్రీనివాస్ రెడ్డి, పోలిశెట్టి నరసింహారావు, అట్లూరి హరిబాబు, కోలా నాగేశ్వరరావు, బెల్లంకొండ అమర గౌడ్, దేవరం ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి కిరణ్ పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య నిర్వహణకు ఆధునిక యంత్రాలు..

- డ్రైన్ క్లీనింగ్ మిషన్లతో మురుగు సమస్యలకు వేగంగా పరిష్కారం..
- మూడు నూతన వాహనాలను ప్రారంభించిన... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.
- స్వచ్ఛ నల్లగొండ లక్ష్యం... పారిశుద్ధ్యంలో మరో ముందడుగు..- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి
..- జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ - పరిశుభ్రమైన నల్లగొండే లక్ష్యం..- మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి





**నల్లగొండ, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి):**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు డ్రైనేజీ సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నూతనంగా కొనుగోలు చేసిన మూడు డ్రైన్ క్లీనింగ్



మిషన్ వాహనాలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఇందిరా భవన్ (క్యాంపు కార్యాలయం) వద్ద జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన డ్రైన్ క్లీనింగ్ మిషన్లతో మురుగు కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను వేగంగా తొలగించేందుకు వీలవుతుందని, తద్వారా డ్రైనేజీ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. నల్లగొండ నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్**

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నగర పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రైన్ క్లీనింగ్ మిషన్లను అవసరమైన ప్రాంతాల్లో సక్రమంగా వినియోగించి మురుగు



కాలువల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.

**పరిశుభ్రమైన నల్లగొండే లక్ష్యం : మేయర్**

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండ నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. నూతన డ్రైన్ క్లీనింగ్ మిషన్ల అందుబాటులోకి రావడంతో పారిశుద్ధ్య సిబ్బందికి మరింత సౌలభ్యం కలుగుతుందని, డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రజలు కూడా చెత్తను డ్రైన్లలో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమీర్, కమిషనర్ వంశీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిల్లర్లపై దాడులు నిలిపివేసి చర్చలు జరపాలి

## - రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

## జిల్లా అధ్యక్షుడు కొండమీది గోవిందరావు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**

రైస్ మిల్లర్లపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక దాడులను వెంటనే నిలిపివేసి,మిల్లర్లతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండమీది గోవిందరావు,కార్యదర్శి నరసింహారావు డిమాండ్ చేశారు. మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంఆర్ ఒప్పందాన్ని ఇరుపక్షాలకు ఆమోదయోగ్యంగా రూపొందించాలని కోరారు. టెస్ట్ మిల్లింగ్ నిర్వహించి ఖరీఫ్, రబీ పంటలకు అవుట్ బర్న్ రేషియోను వేర్వేరుగా నిర్ధారించాలని, క్వింటాల్ ధాన్యానికి బిల్లింగ్ చార్జీని రూ.150కు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. 2014 నుంచి పెండింగ్‌లో ఉన్న సివిల్ సప్లైస్ మిల్లింగ్, రవాణా, డ్రైయేజ్ చార్జీలను చెల్లించాలని, 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. 202223 రబీ టెండర్ ధాన్యానికి న్యాయబద్ధమైన ధర నిర్ణయించాలని, రైస్ మిల్లులను వ్యవసాయ అనుబంధ సంస్థలుగా గుర్తించాలని కోరారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని సరఫరా చేసి, ధాన్యం నాణ్యతను బట్టి బియ్యం రేషియోను నిర్ధారించాలని సూచించారు. ప్రభుత్వ



విధానాల కారణంగా నష్టపోయి డిఫాల్ట్ అయిన మిల్లర్ల ఖాతాలను పూర్తిగా తేల్చి, బకాయిలను నాలుగు విడతల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ ధాన్యాన్ని పూర్తిగా రా రైస్‌గా, రబీ ధాన్యాన్ని పూర్తిగా బాయిల్డ్ రైస్‌గా స్వీకరించాలని, ఎఫ్‌సీఐ కఠిన నిబంధనలను సడలించి మిల్లర్ల 13 డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కోశాధికారి వంగవీటి నాగరాజు, కార్యవర్గ సభ్యులు బచ్చు ఉపేందర్, చౌగాని బిక్షపతి, గౌరవ సలహాదారులు కాసాని వెంకటేశ్వర్లు, వజ్ర రైస్ మిల్ నిర్వాహకులు వట్టె జానయ్య యాదవ్, మల్లారెడ్డి, మధు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# సరళ మైసమ్మ గుడిలో భగ్గుమన్న లొల్లి!

## - పూజారిని నిలదీసి అడ్డుకున్న స్థానికులు
## - పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయితీ.. ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత
## - కొత్త కమిటీకి పగ్గాలు అప్పగించాల్సిందే:
## సర్పంచ్ మంజుల రెడ్డి , స్థానిక ప్రజల డిమాండ్




**చౌటుప్పల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

సరళ మైసమ్మ దేవస్థానంలో కొత్త పాలకవర్గం పంచాయితీ చిలికి చిలికి గాలివానలా మారింది. ఏళ్లు గడుస్తున్నా పాత కమిటీనే కొనసాగించడంపై స్థానికులు రగిలిపోతున్నారు. ఊరి ఉమ్మడి నిర్ణయం మేరకు నూతన కమిటీని నియమించాలని గ్రామస్థులు పట్టుబట్టడంతో రెండు వర్గాల మధ్య వైరం తారస్థాయికి చేరింది. గత మూడు, నాలుగు నెలలుగా వ్యవహారం ఠాణా మెట్లెక్కి, పరస్పర కేసుల వరకూ దారితీసింది. ఈ క్రమంలో తాజాగా ఆలయానికి పూజలు చేసేందుకు వెళ్తున్న అర్చకుడిని అల్లాపురం చౌరస్తా వద్ద గ్రామస్థులు అడ్డుకున్నారు. తమపై దాడి జరిగిందంటూ పూజారి పోలీసులకు తప్పుడు ఫిర్యాదులు ఇవ్వడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయంలో






పూజలు చేసే అర్చకుడు ఒక వర్గానికి వత్తాసు పలుకుతూ తమపై అక్రమ కేసులు ఎందుకు పెట్టాల్సి వచ్చిందో చెప్పాలని నిలదీశారు. దీంతో అక్కడ తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ టేకుల మంజుల రెడ్డి , గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. ఊరంతా ఏకతాటిపైకి వచ్చి ఆలయ అభివృద్ధి కోసం కొత్త కమిటీని కోరుతుంటే, కొందరు స్వార్థంతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పాత కమిటీని తక్షణమే రద్దు చేసి, నూతన పాలకవర్గానికి ఆలయ బాధ్యతలు అప్పగించాల్సిందేనని తేల్చిచెప్పారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# కోదాడలో గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రత

## - శోభాయాత్రలో యువత సంయమనం పాటించాలి..
## డీజేలు, బాణసంచాకు అనుమతి లేదు- నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ కె.నరసింహ







**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**

గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు. బుధవారం నిర్వహించనున్న గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని మంగళవారం కోదాడ పట్టణంలోని పెద్దచెరువు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు, విగ్రహాలు వచ్చే మార్గాలు, వాహనాల రాకపోకలు, పార్కింగ్, విద్యుత్, లైటింగ్ తదితర ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. నిమజ్జన కేంద్రం వద్ద తగినంత లైటింగ్, క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాలు వచ్చే, తిరిగి వెళ్లే మార్గాల్లో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతోపాటు వాహనదారులకు స్పష్టంగా తెలిసేలా రూట్‌మ్యాప్‌లు, మార్గసూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు**

గణేష్ శోభాయాత్ర జరిగే మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు. శోభాయాత్ర సమయంలో భక్తులు, వాహనదారులు, స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

**శోభాయాత్రలో సంయమనం పాటించాలి**

గణేష్ శోభాయాత్రలో యువత సంయమనం పాటిస్తూ ఆదర్శంగా నిలవాలని ఎస్పీ నరసింహ సూచించారు. ఎలాంటి వివాదాలకు తావులేకుండా సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించుకోవాలని కోరారు. డీజేలు, అధిక శబ్దాలతో కూడిన సౌండ్ సిస్టమ్స్, బాణసంచాకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

**నిమజ్జనాలు వాయిదా వేయొద్దు**

గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు బుధవారం రోజునే నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని, ఎలాంటి కారణాలతోనూ నిమజ్జనాలను వాయిదా వేయవద్దని ఎస్పీ సూచించారు. నిమజ్జన కార్యక్రమాల నిర్వహణలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజల సహకారంతో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తి చేయాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, పట్టణ ఎస్ఐలు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్షించాల్సిన పోలీసులే వేధిస్తే...'మాకు రక్షణ ఎవరు?'

## - వృద్ధ దంపతుల భూమిపై కబ్జా యత్నం?- 30 మందితో వచ్చి దౌర్జన్యం.. పోలీసులపై తీవ్ర ఆరోపణలు.

## - కబ్జా యత్నంపై ఫిర్యాదు.. బాధితులపైనే బెదిరింపులా?

## - డీఎస్పీ -ఎస్సై తీరు పై .. ఎస్పీ, డీజీపీకి ఫిర్యాదు..- డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్సై బాబు ను సస్పెండ్ చేయాలి..

## - ఉన్నతస్థాయి విచారణకు వృద్ధ దంపతుల డిమాండ్..

**నల్గొండ సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి):**

శాలిగౌరారం మండలం ఉట్కూర్ గ్రామంలో వృద్ధ దంపతుల భూమి వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. తమ భూమిని స్వాధీనం చేసుకునేందుకు రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా పేర్కొంటున్న కప్పల శ్రీనివాస్ సుమారు 30 మందితో కలిసి సెప్టెంబర్ 20న భూమిలోకి ప్రవేశించి కడీలు పాతేందుకు ప్రయత్నించారని యంపల్ల శ్రీనివాస్‌రెడ్డి (68), కమలమ్మ (62) ఆరోపించారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసినా



మూడు రోజులుగా కేసు నమోదు చేయకుండా పోలీసులు జాప్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేసు నమోదు చేయాలని





కోరగా తమనే బైండోవర్ చేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. డీఎస్పీ శివరామిరెడ్డి, ఎస్ఐ పి.బాబు ప్రత్యర్థులకు సహకరిస్తున్నారని, పోలీసు అధికారులకు,బ్రోకర్‌కు మధ్య కుమ్మక్కు ఉందనే అనుమానం ఉందని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ కావాల్సి ఉంది. 40 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమి తమదేనని, కుటుంబ సభ్యుల ద్వారా పత్రాల విషయంలో వివాదం ఏర్పడి ప్రస్తుతం సివిల్ కోర్టులో కేసులు



Telangana State Police Department

Reception Centre Acknowledgement

Police Station : Shaligouraram District : Nalgonda

Acknowledgment Number : NLG/SGRM_NLG/200926/00405

Date & Time of Submission : 20-09-2026 16:23

Applicant Name : Srinivasreddy Yapalla Service Name : Petition

Applicant Contact No : 5300145104 Sub Service : Crime Petition

Issue Authority

Name : THANGELLA DEVENDER

Rank : PC

Contact the Below Officers for any Assistance

| | Office Number | Mobile Number |
|---|---|---|
| SHO | | |
| ACP | | |

కొనసాగుతున్నాయని దంపతులు తెలిపారు. కోర్టులో వివాదం నడుస్తుండగానే గుంపులతో వచ్చి భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయడం వల్ల తమ ప్రాణాలకు ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎస్పీ, డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 20న జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని, తమపై వచ్చిన బెదిరింపుల ఆరోపణలపైనా నిష్పక్షపాత విచారణ జరిపించాలని కోరారు. తమకు, తమ ఆస్తికి రక్షణ కల్పించాలని ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ఠ బందోబస్తు..

## - నిఘా నీడలో శోభాయాత్ర... 1,000 మంది పోలీసులతో భద్రత..

## - ఎత్తును బట్టి ప్రత్యేక నిమజ్జన మార్గాలు..

## - డీజేలకు అనుమతి లేదు..- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ సెప్టెంబర్ 22,(ప్రజా జ్యోతి ):**

జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 6,184 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో సుమారు 1,000 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గణేష్ విగ్రహాల ఎత్తును బట్టి ప్రత్యేక నిమజ్జన మార్గాలను నిర్దేశించినట్లు ఎస్పీ తెలిపారు. 10 అడుగుల లోపు విగ్రహాలను బతుకమ్మకుంట, వల్లభరావు చెరువులో, 10 అడుగులకు పైబడిన విగ్రహాలను క్లాక్‌టవర్ –రామగిరిపానగల్ ఫ్లైఓవర్‌తిప్పర్తివేములపల్లి మీదుగా వేములపల్లి కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశానికి తరలించాలని సూచించారు. సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఉన్నందున 10 అడుగులకు పైబడిన విగ్రహాలను 14వ మైలు, హాలియా వైపు అనుమతించబోమని స్పష్టం చేశారు.

### సీసీ కెమెరాలతో నిరంతర నిఘా..

ప్రధాన రహదారులు, గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి శోభాయాత్రను నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే మండపాలు, విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేసి ప్రత్యేక నంబర్లు కేటాయించినట్లు ఎస్పీ తెలిపారు.

### 1,000 మందితో పటిష్ఠ బందోబస్తు..

ఒక ఏఎస్పీ, అదనపు ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 23 మంది సీఐలు, 60 మంది ఎస్సైలు, 850 మందికి పైగా ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులతో పాటు బాంబ్, డాగ్ స్క్వాడ్, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిపి సుమారు 1,000 మంది విధులు నిర్వహించనున్నారు. ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు, ఫ్లడ్‌లైట్లు, క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.



### ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా డైవర్షన్లు..

నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా నల్లగొండ పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక డైవర్షన్లు ఏర్పాటు చేశారు. పూల్ చౌరస్తా, వన్‌టౌన్, క్లాక్‌టవర్, పుల్లారెడ్డి సెంటర్, రామాలయం, చందమామ టవర్, పానగల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. భారీ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

### డీజేలకు అనుమతి లేదు..

నిమజ్జన శోభాయాత్రలో డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. బాణాసంచా కాల్చరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే ఆల్కహాల్ మీటర్లతో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో చిన్నపిల్లలను అనుమతించరాదని, మహిళల భద్రత కోసం షీ టీమ్స్ నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.

### శాంతియుతంగా నిమజ్జనం నిర్వహించాలి..

"జీరో యాక్సిడెంట్‌జీరో ఇన్సిడెంట్" లక్ష్యంతో నిమజ్జన ఏర్పాట్లు చేశాం. గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ నిర్దేశించిన మార్గాల్లోనే శోభాయాత్ర నిర్వహించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. ప్రజలు సంయమనం పాటించి పోలీస్ శాఖకు సహకరిస్తే నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించవచ్చని ఆయన కోరారు.